# సాంఘిక శాస్త్రం నమూనా ప్రశ్నాపత్రం-2

## పేపర్-2

**10వ తరగతి** **మార్కులు: 40**

**సమయం: 2.45గం.లు**

**సాధారణ సూచనలు:**

i. ఈ ప్రశ్నపత్రంలో మూడు (i,ii,iii) సెక్షన్‌లున్నాయి.

ii . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

iii. సెక్షన్-iii లో అంతర్గత వెసలుబాటు కలదు.

iv. మీకివ్వబడిన 2.45ని. సమయంలో 15ని. సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడింది.

### పార్ట్-ఎ విభాగం-1

$7 \times 1 = 7$మా

సూచనలు:

i .అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii . ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

iii. సమాధానం 1 లేదా 2 వాక్యాలలో రాయండి.

1. సామ్రాజ్యవాదం అనగానేమి?
2. గెస్టాపో అంటే ఏమిటి?
3. రాష్ట్ర జాబితాలోని అంశాలు ఎన్ని? అవి ఏవి?
4. భద్రతా సమితిలో శాశ్వతా సభ్యదేశాలెన్ని? అవి ఏవి?
5. అలీనోద్యమం యొక్క ఆశయాలేమిటి?
6. పాకిస్తాన్ దేశంతో సరిహద్దు కలిగిన రాష్ట్రాలేవి
7. 3 ఈశాన్య రాష్ట్రాల పేర్లు రాయండి?

www.sakshieducation.com

విభాగం – 2 6 × 2 = 12మా

సూచనలు:

i . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

iii. సమాధానం 4లేదా5 వాక్యాలలో రాయండి.

8. బహుళార్థక సాధక ఆనకట్టల వల్ల, దేశానికి లాభమా? నష్టమా? మీ అభిప్రాయాన్ని సమర్థించండి.

9. తెలంగాణలోని రైతులు, కూలీలు ఎదుర్కొనే సమస్యలు ఇతర ప్రాంతాల కంటే భిన్నమైనది? వివరించుము.

10. భారతదేశ అవుట్‌లైన్ పటం గీసి గంగానది వ్యవస్థను గుర్తించండి?

11. యుద్ధాలను నివారించి శాంతిని పెంపొందించే కొన్ని నినాదాలు రాయండి.

12. 2016 నవంబర్ 08న రూ.500 – 1000ల నోట్ల రద్దును ప్రశంసిస్తు సమాధానం రాయుము.

13. ప్రక్కనున్న చిత్రాన్ని పరిశీలించి నాలుగు లేదా ఐదు వాక్యాలలో జవాబు రాయండి.



చిత్రం 12.9: నాగసాకి మీద అణు బాంబు

విభాగం-3 $4 \times 4 = 16$మా

సూచనలు:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

iii. సమాధానం 8 లేదా 10 వాక్యాలలో రాయండి.

iv. ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు. ఏదేని ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయుము.

14. ఎ. కింది పేరాగ్రాఫ్ చదివి వ్యాఖ్యానించండి.

ఈ మహిళలు దళితులు అత్యంత పేదలు. తమ భర్తలు, మగవాళ్ళు సారాయికి బానిసలు కావడంతో తీవ్ర కష్టాలకులోను కాసాగారు. ఈ మహిళల్లో చాలామంది అక్షరాస్యత తరగతులకు హాజరు కాసాగారు. వీళ్ళు తరచు తమ సమస్యల గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్ళు. ఈ రాత్రిపూట తరగతుల వల్ల ఈ మహిళలకు తమ జీవితాల గురించి మాట్లాడుకునే అవకాశం లభించింది. కొత్త సంబంధాలను ఏర్పరిచింది.

(లేదా)

బి. దేశ విభజన సమయంలో ఘోరాల తరువాత రాజకీయ రంగం నుంచి మతాన్ని దూరంగా ఉంచటానికి కొంత ప్రయత్నం జరిగింది. ఐతే ఆ తరువాత కాలం మతధోరణి ఉన్న కొత్త రాజకీయ సమీకరణను చవిచూసింది. రాజకీయ ఉద్దేశాలకు మతాన్ని వాడకోవడం ప్రభుత్వ పక్షపాత ధోరణి కారణంగా ప్రమాదకరమైన పది గ్రామాలకు దారితీసి దేశ ఐక్యత, సమగ్రతలనే ప్రశ్నార్థకంగా మార్చింది.

15.

ఎ) ప్రపంచంలో శాంతి నెలకొల్పటానికి ఐక్యరాజ్యసమితి నిర్వహించే వివిధ పాత్రలు ఏమిటి?

(లేదా)

బి) భారతదేశంలో గల బహుళపార్టీ వ్యవస్థ వల్ల ప్రజలు పొందుతున్న ప్రయోజనాలు, ఎదుర్కొంటున్న సమస్యలను విశ్లేషించండి.

www.sakshieducation.com

16. ఎ)

పటం 2 : 1947 నుంచి నేటివరకు పాలస్తీనా కోల్పోయిన భూభాగం




పైనున్న పాలస్తీనా దేశ పటాన్ని పరిశీలించి మీ అభిప్రాయాన్ని రాయండి.

(లేదా)

బి)

మొత్తం పంటవేసిన విస్తీర్ణం - మిలియన్ హెక్టార్లు

| ప్రాంతం | 1955-56 | 2006-07 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| ఆంధ్ర | 4.2 | 5.3 | 20 |
| తెలంగాణ | 4.8 | 5 | 5 |

సాగునీటి కింద ఉన్న నికర విస్తీర్ణం, లక్షల హెక్టార్లలో

| ప్రాంతం | 1955-56 | 2006-07 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| ఆంధ్ర | 17 | 23 | 135 |
| తెలంగాణ | 7 | 19 | 257 |

మూలం : శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు

అదే విధంగా సాగునీటి సౌకర్యాల విస్తరణలో తెలంగాణలో ప్రధానంగా బావులపై ఆధారపడితే ఆంధ్ర ప్రాంతంలో కాలవలపై ఆధారపడ్డారు.

సాగునీటి కింద ఉన్న నికర విస్తీర్ణం, 2007లో లక్షల హెక్టార్లలో

| ప్రాంతం | బావులు | కాలువలు | చెరువులు | ఇతరాలు |
|---|---|---|---|---|
| ఆంధ్ర | 5 | 13 | 2.5 | 2.5 |
| తెలంగాణ | 14 | 2.5 | 2 | 0.5 |

పై పట్టికను పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల స్థితిగతులను వివరించండి?

17. ఎ) కింద ఇవ్వబడిన ప్రాంతాలను ప్రపంచపటంలో గుర్తించండి.

1) వియత్నాం 2) అరేబియా సముద్రం

3) ఫ్రాన్స్ 4) దక్షిణ అమెరికా ఖండం

(లేదా)

బి) 1) న్యూజిలాండ్ 2) మధ్యధరా సముద్రం

3) ఉత్తర కొరియా 4) కాన్‌బెర్రా నగరం గల దేశం (ఖండం)

పార్ట్ -బి 5 మా

సమయం: 30 నిమిషాలు

సూచనలు:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

iii. ప్రతి ప్రశ్నకు నాలుగు (ఎ, బి, సి, డి) సమాధానాలు ఇవ్వబడినాయి. సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయుము.

1. ఇరవయ్యవ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్నది?

ఎ) కార్ల్ మార్క్స్ బి) జాన్ లాక్

సి) ఎరిక్ హబ్స్ బాయ్ డి) నౌరోజి

2. జపాన్ పార్లమేరిట్

ఎ) పంచాయత్ బి) డైట్

సి) డ్యూమా డి) పైవేవీ కావు

3. ప్రపంచంలో మూడవ అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం?

ఎ) చైనా బి) భారతదేశం

సి) జపాన్ డి) వియత్నాం

4. నాజీజం ఆవిర్భవించిన దేశం?

ఎ) జర్మనీ బి) ఇటలీ

సి) ఆస్ట్రియా డి) టర్కీ

5. లౌకిక సామ్యవాదం అనే పదాలు రాజ్యాంగ ప్రవేశికలో చేర్చిన సంవత్సరం

ఎ) 1974 బి) 1976

బి) 1975 డి) 1778

6. రాష్ట్రాలలో ---అధికరణం ద్వారా రాష్ట్రపతి, రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టవచ్చును?

ఎ) 362 ఆర్టికల్ బి) 360 ఆర్టికల్

సి) 350 అధికరణం డి) 356 అధికరణం

7. శ్రీలంకతో శాంతి ప్రక్రియలకు శ్రీకారం చుట్టింది?

ఎ) పి.వి. నరసింహారావు బి) ఇందిరాగాంధీ

సి) రాజీవ్ గాంధీ డి) అటల్ బిహారి వాజ్‌పేయ్

www.sakshieducation.com

8. ఐక్యరాజ్య సమితి బాలల అత్యవసర నిధి సంస్థ ప్రధాన కార్యాలయం?

ఎ) పారిస్ బి) న్యూఢిల్లీ

సి) లండన్ డి) న్యూయార్క్

9. సైలెంట్ వ్యాలీ ఉద్యమం ఈ రాష్ట్రానికి సంబంధించినది?

ఎ) మధ్యప్రదేశ్ బి) కేరళ

సి) మహారాష్ట్ర డి) అరుణాచల్ ప్రదేశ్

10. ఐక్యరాజ్యసమితి ప్రస్తుత ప్రధాన అధ్యక్షులు ఎవరు?

ఎ) డోనాల్డ్ ట్రంప్ బి) బాన్‌కీ మూన్

సి) జీన్ పింగ్ డి) ఆంటోనియో గుటేరస్

www.sakshieducation.com